www.wingovtjobs.com

[redacted]

# పంచాయతీ సెక్రటరీ మోడల్ గ్రాండ్ టెస్ట్

**ప్రశ్నలు : 150** **మార్కులు : 150** **సమయం: 150 నిమిషాలు**

## పేపర్ - I (జనరల్ స్టడీస్)

**1.** ఆస్ట్రేలియన్ ఓపెన్ -2014 పురుషుల సింగిల్స్ విజేత?

1) స్టానిస్లాస్ వావ్రింకా, స్విట్జర్లాండ్ 2) రఫెల్ నాదల్, స్పెయిన్

3) దానియల్ నెస్టర్, కెనడా 4) ఆండీ ముర్రే, బ్రిటన్

**2.** 65వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అశోకచక్ర పురస్కారానికి (మరణానంతరం) ఎంపికైన ఆంధ్ర ప్రదేశ్ గ్రేహౌండ్స్ ఆర్ఐ ఎవరు?

1) కె. ప్రసాద్ బాబు 2) పి. రఘునాథ్‌రావు

3) ఆర్. మనోజ్ కుమార్ 4) ఎల్. శ్రీవాత్సవ చైతన్య

**3.** 2014-15 ఆర్థిక సంవత్సరానికి నాబార్డ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను ఎంతగా నిర్ణయించింది?

1) రూ. 1,15,039 కోట్లు 2) రూ. 1,25,039 కోట్లు

3) రూ. 1,35,039 కోట్లు 4) రూ. 1,45,039 కోట్లు

**4.** 2014 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 'పద్మవిభూషణ్' పురస్కారాన్ని ఎవరికి ప్రకటించింది?

1) రఘునాథ్ మషేల్కర్ 2) బీకేఎస్ అయ్యంగార్

3) గులాం మహ్మద్ షేక్ 4) 1, 2

**5.** జాతీయ ఓటర్ల దినోత్సవం?

1) జనవరి 10 2) జనవరి 15 3) జనవరి 20 4) జనవరి 25

**6.** 2014 జనవరి 28న ఆర్‌బీఐ ప్రకటించిన పరపతి విధాన సమీక్ష ప్రకారం రెపో రేటు ఎంత?

1) 7.25% 2) 7.50% 3) 7.75% 4) 8%

**7.** 'చాంగ-3' అనే వ్యోమనౌకను ఇటీవల చంద్రుడి పైకి విజయవంతంగా ప్రయోగించిన దేశం?

1) అమెరికా 2) జపాన్ 3) చైనా 4) రష్యా

**8.** విపత్తుల్లో పక్కా ఇళ్లు కోల్పోయిన వారికి ఇచ్చే పరిహారాన్ని రూ. 35 వేల నుంచి ఎంతకు పెంచాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది?

1) రూ. 40 వేలు 2) రూ. 50 వేలు 3) రూ. 60 వేలు 4) రూ. 70 వేలు

**9.** రాష్ట్రంలో ఎన్ని ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేయడానికి 2013 డిసెంబరులో ప్రభుత్వం ఆమోదం తెలిపింది?

1) 134 2) 234 3) 334 4) 434

NOTE: Inform[redacted]h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

[redacted]

**10.** ప్రతిష్ఠాత్మక నాయుడమ్మ అవార్డు-2014 గ్రహీత?

1) సుబ్బన్న అయ్యప్పన్ 2) ఎం.వై.ఎస్.ప్రసాద్

3) కె. రాధాకృష్ణన్ 4) సురేష్ కుమార్

**11.** 2013 డిసెంబరు 3న ఒడిశాలోని చాందీపూర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి విజయవంతంగా పరీక్షించిన అణ్వస్త్ర సామర్థ్య క్షిపణి పృథ్వి-2 పరిధి ఎంత?

1) 150 కి.మీ. 2) 250 కి.మీ. 3) 350 కి.మీ. 4) 450 కి.మీ.

**12.** 2013 సంవత్సరానికి ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రచురించిన 'ప్రపంచ అవినీతి దేశాల జాబితా'లో భారత్ స్థానం?

1) 64 2) 74 3) 84 4) 94

**13.** అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించిన '2013 మేటి వన్డే జట్టు' కెప్టెన్‌గా ఎవరు ఎంపికయ్యారు?

1) మహేంద్ర సింగ్ ధోని, ఇండియా 2) హషీమ్ ఆమ్లా, దక్షిణాఫ్రికా

3) కుమార సంగక్కర, శ్రీలంక 4) అలిస్టర్ కుక్, ఇంగ్లండ్

**14.** ఎన్ని కిలోల గ్యాస్ సిలిండర్‌ను వినియోగదారులు నేరుగా పెట్రోల్ బంకుల్లో పొందే విధానానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది?

1) 2 2) 3 3) 4 4) 5

**15.** భారత తొలి అంగారక ఉపగ్రహం మంగళయాన్ ఏ రోజు భూగ్రహ పరిధిని దాటి అరుణగ్రహాన్ని చేరేందుకు అంగారక బదిలీ మార్గంలోకి ప్రవేశించింది?

1) 2013, డిసెంబరు 1 2) 2013, డిసెంబరు 5

3) 2013, డిసెంబరు 15 4) 2013, డిసెంబరు 20

**16.** అమెరికాకు చెందిన న్యూస్ వెబ్‌సైట్ హఫింగ్టన్ పోస్ట్ రూపొందించిన 'ప్రపంచంలోని తప్పనిసరిగా పాల్గొనదగిన ఉత్సవాల జాబితా'లో చోటు పొందిన భారతీయ పండుగ/ ఉత్సవం?

1) దీపావళి 2) కుంభమేళా 3) దసరా 4) 1, 2

**17.** 2017లో జరగనున్న అండర్-17 ఫిఫా సాకర్ ప్రపంచకప్‌కు ఏ దేశం ఆతిథ్యం ఇవ్వనుంది?

1) దక్షిణాఫ్రికా 2) ఐర్లాండ్ 3) ఇండియా 4) ఉజ్బెకిస్థాన్

**18.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ రోజున ఏడో విడత భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది?

1) 2013, డిసెంబరు 2 2) 2013, డిసెంబరు 4

3) 2013, డిసెంబరు 6 4) 2013, డిసెంబరు 8

**19.** 2013 డిసెంబరు 5న జొహాన్నెస్‌బర్గ్‌లో మరణించేనాటికి దక్షిణాఫ్రికా జాతిపిత నెల్సన్ మండేలా వయసు?

1) 93 ఏళ్లు 2) 95 ఏళ్లు 3) 97 ఏళ్లు 4) 99 ఏళ్లు

NOTE: Inform [redacted] h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**20.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'క్యూను' గ్రామం ఏ దేశంలో ఉంది?

1) జింబాబ్వే 2) దక్షిణాఫ్రికా 3) సోమాలియా 4) ఉగాండా

**21.** ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాలు-మొత్తం అసెంబ్లీ స్థానాలకు సంబంధించి సరైన జతలు?

ఎ. మధ్యప్రదేశ్ - 230 బి. ఛత్తీస్‌గఢ్ - 90

సి. రాజస్థాన్ - 200 డి. ఢిల్లీ - 70

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి 3) ఎ, బి, డి 4) పైవన్నీ

**22.** అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' ఏ గ్రహం పైకి పంపిన క్యూరియాసిటీ రోవర్ ఇటీవల ఆ గ్రహంపై లక్షోసారి లేజర్‌ను పేల్చింది?

1) అంగారకుడు 2) గురుడు 3) శుక్రుడు 4) శని

**23.** ఇటీవల ఏ క్రీడాకారిణి 'అన్‌బ్రేకబుల్' పేరిట ఆత్మకథను రచించింది?

1) సైనా నెహ్వాల్ 2) మేరీకోమ్ 3) సానియా మీర్జా 4) పి.వి. సింధు

**24.** 500 కంపెనీలతో ఫార్చ్యూన్ ఇండియా పత్రిక 2013 డిసెంబరులో రూపొందించిన జాబితాలో వార్షిక ఆదాయపరంగా దేశంలో అతిపెద్ద కంపెనీగా నిలిచింది?

1) రిలయన్స్ ఇండస్ట్రీస్ 2) భారత్ పెట్రోలియం

3) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 4) హిందుస్థాన్ పెట్రోలియం

**25.** అమెరికా కార్ల కంపెనీ జనరల్ మోటార్స్ (జీఎం)కు తొలి మహిళా సీఈఓగా నియమితులైంది?

1) రోసాలినా హిగ్గిన్స్ 2) రోజ్ ఎలిజబెత్

3) జెన్నిఫర్ లీసా 4) మేరీ బారా

**26.** ఇంగ్లండ్‌కు చెందిన ఇద్దరు కంప్యూటర్ శాస్త్రవేత్తలు స్టీవెన్ స్కీనా, ఛార్లెస్ వార్డ్ రూపొందించిన మానవ చరిత్రలోకెల్లా అత్యంత ప్రధానమైన 10 మంది వ్యక్తుల జాబితాలో ప్రథమ స్థానంలో నిలిచినవారు?

1) ఏసుక్రీస్తు 2) నెపోలియన్ బోనపార్టె

3) విలియం షేక్‌స్పియర్ 4) అడాల్ఫ్ హిట్లర్

**27.** భారత వైమానిక దళంలో విశేష సేవలందించిన ఏ యుద్ధ విమానాలకు ఇటీవల వీడ్కోలు పలికారు?

1) మిగ్-11 2) మిగ్-21 3) మిగ్-31 4) మిగ్-41

**28.** టైమ్ మ్యాగజీన్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్-2013'గా ఎవరిని ఎంపిక చేసింది?

1) పోప్ ఫ్రాన్సిస్ 2) బరాక్ ఒబామా

3) ఎడ్వర్డ్ స్నోడెన్ 4) బషర్ అల్ అసద్

**29.** 'ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్-2013' అవార్డు గ్రహీత?

1) కుమార సంగక్కర 2) మహేల జయవర్ధనే

3) మహేంద్ర సింగ్ ధోనీ 4) మైకేల్ క్లార్క్

NOTE: Inform[redacted]h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

[redacted]

**30.** లాల్ తన్‌హావ్లా ఇటీవల ఏ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిదోసారి ప్రమాణ స్వీకారం చేశారు?

1) నాగాలాండ్ 2) అసోం 3) త్రిపుర 4) మిజోరాం

**31.** రోదసీలోకి ఒక కోతిని పంపి, దాన్ని క్షేమంగా భూమిపైకి తీసుకొచ్చినట్లు ఇటీవల ఏ దేశం ప్రకటించింది?

1) ఇరాక్ 2) దక్షిణ కొరియా 3) ఇరాన్ 4) ఉత్తర కొరియా

**32.** దేశంలోని ఏకైక ఏరోస్పేస్ ప్రత్యేక ఆర్థిక మండలం (సెజ్) ఏ జిల్లాలో ఉంది?

1) రంగారెడ్డి 2) శ్రీకాకుళం 3) అనంతపురం 4) గుంటూరు

**33.** 2013 నవంబరులో ప్రపంచ వ్యవసాయ సదస్సును ఏ నగరంలో నిర్వహించారు?

1) హైదరాబాద్ 2) బెంగళూరు 3) న్యూఢిల్లీ 4) కోల్‌కతా

**34.** అంగారక గ్రహాన్ని అధ్యయనం చేయడానికి 2013 నవంబరులో ఇస్రో ప్రయోగించిన మంగళ్‌యాన్ (మామ్) బరువు ఎన్ని కిలోలు?

1) 1137 2) 1237 3) 1337 4) 1437

**35.** భారతీయ వైద్య మండలి (ఎంసీఐ)ని కేంద్ర ప్రభుత్వం 2013 నవంబరులో పునర్వ్యవస్థీకరించింది. ఈ మండలి పదవీకాలం?

1) రెండేళ్లు 2) మూడేళ్లు 3) నాలుగేళ్లు 4) అయిదేళ్లు

**36.** ఇటీవల భారత నౌకాదళంలోకి చేరిన అడ్వాన్స్‌డ్ జెట్ ట్రెయినర్ నాలుగో తరానికి చెందిన అత్యాధునిక ఎయిర్‌క్రాఫ్ట్‌ను గుర్తించండి.

1) హాక్-112 2) హాక్-122 3) హాక్-132 4) హాక్-142

**37.** అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రవాసాంధ్రుడు?

1) చివుకుల ఉపేంద్ర 2) సంజయ్ పటేల్ 3) దీపేంద్ర బారు 4) ధీరజ్ వర్మ

**38.** జపాన్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'ఆర్డర్ ఆఫ్ ద రైజింగ్‌సన్, గోల్డ్ అండ్ సిల్వర్ స్టార్' పురస్కారాన్ని ఇటీవల ఎవరికి ప్రదానం చేసింది?

1) ఏపీజే అబ్దుల్ కలాం 2) ఇ. శ్రీధరన్

3) సి. రంగరాజన్ 4) మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా

**39.** 'హయాన్' పెను తుపాను ఏ దేశంలో ఏర్పడింది?

1) చైనా 2) జపాన్ 3) ఫిలిప్పీన్స్ 4) శ్రీలంక

**40.** అందాల పోటీలు - విజేతలకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

ఎ) మిస్ ఎర్త్ 2013 - అలీజ్ హెన్రిక్, వెనెజులా

బి) మిస్ యూనివర్స్ 2013 - గాబ్రియేలా ఐలర్, వెనెజులా

సి) మిస్ వరల్డ్ 2013 - మేగన్ యంగ్, ఫిలిప్పీన్స్

డి) మిస్ ఆసియా పసిఫిక్ వరల్డ్ 2013 - సృష్టి రాణా, ఇండియా

1) ఎ, బి, సి 2) ఎ, బి, డి 3) బి, సి, డి 4) పైవన్నీ

[redacted]

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**41.** చోగమ్ సదస్సు-2013ను ఎక్కడ నిర్వహించారు?

1) కొలంబో 2) న్యూఢిల్లీ 3) ఖాట్మండు 4) ఇస్లామాబాద్

**42.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎన్నిసార్లు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించింది?

1) రెండు 2) మూడు 3) నాలుగు 4) అయిదు

**43.** దేశంలోనే తొలిసారిగా అంతా మహిళలే పనిచేసే ప్రభుత్వ రంగ బ్యాంకు 'భారతీయ మహిళా బ్యాంకు' (బీఎంబీ) తొలి సీఎండీగా ఎవరు నియమితులయ్యారు?

1) త్రిపురాన వెంకటరత్నం 2) సునీతా నారాయణన్

3) ఉషా అనంత సుబ్రమణియన్ 4) అరుణిమా సిన్హా

**44.** 101వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను 2014 ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు ఎక్కడ నిర్వహించారు?

1) కోల్‌కతా 2) జమ్మూ 3) భువనేశ్వర్ 4) ముంబయి

**45.** 2013 నోబెల్ వైద్య శాస్త్ర బహుమతిని ముగ్గురికి ప్రదానం చేశారు. కిందివారిలో ఈ అవార్డు పొందని వ్యక్తి?

1) పీటర్ హిగ్స్ 2) జేమ్స్ రాథ్‌మన్

3) ర్యాండీ షెక్‌మన్ 4) థామస్ సూదాఫ్

**46.** 2013 నవంబరులో చెన్నైలో జరిగిన ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ నెగ్గిన మాగ్నస్ కార్ల్‌సన్ ఏ దేశస్థుడు?

1) నార్వే 2) రష్యా 3) చైనా 4) జపాన్

**47.** 2013 డిసెంబరులో న్యూఢిల్లీలో జరిగిన జూనియర్ పురుషుల హాకీ ప్రపంచకప్‌ను గెలుచుకున్న దేశం?

1) ఫ్రాన్స్ 2) జర్మనీ 3) ఇండియా 4) ఆస్ట్రేలియా

**48.** ప్రపంచంలోనే అతిపెద్ద రామాలయం ఎక్కడ నిర్మిస్తున్నారు?

1) లక్నో 2) గాంధీనగర్ 3) పాట్నా 4) శ్రీనగర్

**49.** 2013 నవంబరులో హైదరాబాద్‌లో జరిగిన 18వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన వారు?

1) అమితాబ్ బచ్చన్ 2) కమల్‌హాసన్ 3) రజనీకాంత్ 4) రణ్‌బీర్ కపూర్

**50.** 2013 అక్టోబరు 4న జాతీయ విపత్తు మండలి ఎన్నో సమావేశాన్ని న్యూఢిల్లీలో నిర్వహించింది?

1) మూడు 2) అయిదు 3) ఏడు 4) తొమ్మిది

**51.** ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం 2013 అక్టోబరులో ఏ దేశంలో రసాయన ఆయుధాలను ధ్వంసం చేశారు?

1) ఇరాక్ 2) ఇరాన్ 3) సిరియా 4) ఉత్తర కొరియా

NOTE: Inform[redacted]h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com

[redacted]

52. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తొలి మహిళా అధిపతి (ఛైర్‌పర్సన్)గా ఎవరు నియమితులయ్యారు?

1) నందితా శరణ్ 2) అరుంధతీ భట్టాచార్య

3) ఇంద్రా నూయి 4) వరూధిని సింగ్

53. 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ (ఐఐఆర్ఎం)' ఎక్కడ ఉంది?

1) హైదరాబాద్ 2) చెన్నై 3) బెంగళూరు 4) తిరువనంతపురం

54. 2013 అక్టోబరులో ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన తుపానుకు పై-లిన్‌గా నామకరణం చేసిన దేశమేది?

1) థాయ్‌లాండ్ 2) శ్రీలంక 3) బంగ్లాదేశ్ 4) మయన్మార్

55. 8వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు (ఈఏఎస్)ను 2013 అక్టోబరు 10న ఎక్కడ నిర్వహించారు?

1) బ్రూనై 2) థాయ్‌లాండ్ 3) కాంబోడియా 4) మయన్మార్

56. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'NOTA' ఏ రంగానికి సంబంధించింది?

1) పర్యావరణం 2) క్రీడలు 3) విద్య 4) ఎన్నికలు

57. 'సాధువు కల - వెయ్యి టన్నుల బంగారం' నేపథ్యంలో వార్తల్లోకి వచ్చిన రాజారావు రాంబక్ష్‌సింగ్ కోట ఏ రాష్ట్రంలో ఉంది?

1) మహారాష్ట్ర 2) గుజరాత్ 3) ఉత్తరప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

58. దేశీయంగా ఇథనాల్ తయారు చేసేందుకు భారత్ ఇటీవల ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?

1) ఫిన్లాండ్ 2) ఆస్ట్రేలియా 3) ఫ్రాన్స్ 4) ఇటలీ

59. ప్రతిష్ఠాత్మక ఆంగ్ల సాహిత్య బహుమతి 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2013' గ్రహీత?

1) ఎలీనర్ కాటన్, న్యూజిలాండ్ 2) కేరీ షల్ మే, ఫ్రాన్స్

3) ఝుంపా లాహిరి, ఇండియా 4) అనితా దేశాయ్, ఇండియా

60. పశ్చిమ కనుమల్లోని అత్యంత అరుదైన పర్యావరణాన్ని కాపాడటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ఏది?

1) రంగరాజన్ కమిటీ 2) కస్తూరి రంగన్ కమిటీ

3) అహ్లువాలియా కమిటీ 4) పచౌరియా కమిటీ

61. గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌కు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్‌ఫెక్షన్‌ను పసుపులోని 'కర్క్యుమిన్' రసాయనం అడ్డుకుంటుందని చిత్తరంజన్ జాతీయ క్యాన్సర్ సంస్థ (సీఎన్‌సీఐ) ఇటీవల వెల్లడించింది. ఈ సంస్థ ఎక్కడుంది?

1) కోల్‌కతా 2) న్యూఢిల్లీ 3) ముంబయి 4) హైదరాబాద్

62. ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) ఎన్నికల గుర్తు?

1) చెప్పులు 2) చీపురు 3) లాంతరు 4) గుడిసె

NOTE: Inform[redacted]h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**63.** భారత వాయుసేన నూతన అధిపతి?

1) ఎస్‌పీకే బ్రౌన్ 2) విక్రంసింగ్

3) అరూప్ రాహా 4) అనిల్ చౌహాన్

**64.** 2013 అక్టోబరులో జరిగిన 'సియోల్ ఇంటర్నేషనల్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎగ్జిబిషన్'లో భారత్ ప్రదర్శించిన నూతన క్షిపణి ఏది?

1) ప్రగతి 2) నవత 3) ప్రశంస్ 4) ప్రతీక్

**65.** భారత అంతరిక్ష పరిశోధన పితామహుడు?

1) హోమీ జహంగీర్ బాబా 2) విక్రం సారాభాయ్

3) ఏపీజే అబ్దుల్ కలాం 4) కస్తూరి రంగన్

**66.** 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' గ్రంథ రచయిత?

1) మౌలానా అబుల్ కలాం ఆజాద్ 2) దాదాబాయ్ నౌరోజీ

3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బంకించంద్ర ఛటర్జీ

**67.** మొట్టమొదటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి?

1) రాజేంద్ర ప్రసాద్ 2) జగ్జీవన్ రామ్

3) బి.ఆర్. అంబేద్కర్ 4) వల్లభాయ్ పటేల్

**68.** భారతదేశ విభజనకు సంబంధించి మౌంట్ బాటన్ ప్రణాళికను ఏ రోజున ప్రకటించారు?

1) 1947 ఏప్రిల్ 3 2) 1947 మే 3 3) 1947 జూన్ 3 4) 1947 జులై 3

**69.** 1857 సిపాయిల తిరుగుబాటు కాలంలో గవర్నర్ జనరల్?

1) హార్డింజ్ 2) డల్హౌసీ 3) కానింగ్ 4) మేయో

**70.** బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బెంగాల్‌లో జరిగిన ఫకీరు తిరుగుబాటుకు నాయకత్వం వహించింది?

1) సయ్యద్ అహ్మద్ 2) విలాయత్ అలీ 3) బాలక్ సింగ్ 4) చిరాగ్ అలీ

**71.** 'సంవాద కౌముది' పత్రిక ప్రారంభించింది?

1) స్వామి వివేకానంద 2) రాజా రామమోహన్ రాయ్

3) దయానంద సరస్వతి 4) దేవేంద్రనాథ్ ఠాగూర్

**72.** బర్డోలీ సత్యాగ్రహానికి నాయకత్వం వహించింది?

1) మహాత్మాగాంధీ 2) సర్దార్ వల్లభాయ్ పటేల్

3) ఆచార్య వినోబా భావే 4) బిపిన్ చంద్రపాల్

**73.** రామకృష్ణ మిషన్ స్థాపకులు?

1) రామకృష్ణ పరమహంస 2) ఆత్మారాం పాండురంగ

3) స్వామి వివేకానంద 4) గోపాలకృష్ణ గోఖలే

NOTE: Inform[redacted]h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**74.** కిందివారిలో నిజాం నవాబు కానివారు?

1) నిజాం-ఉల్-ముల్క్ 2) నాసర్ జంగ్

3) మీర్ జాఫర్ 4) సలాబత్ జంగ్

**75.** బ్రిటన్ ప్రధానమంత్రి రామ్‌సే మెక్ డొనాల్డ్ హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పాటు చేస్తూ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించిన సంవత్సరం?

1) 1930 2) 1931 3) 1932 4) 1933

**76.** 'ఆత్మీయ సభ'ను రాజా రామమోహన్ రాయ్ ఎప్పుడు ప్రారంభించారు?

1) 1815 2) 1820 3) 1825 4) 1830

**77.** ఏ ఉద్యమంలో భాగంగా దండియాత్ర జరిగింది?

1) శాసనోల్లంఘన 2) సహాయ నిరాకరణ

3) క్విట్ ఇండియా 4) వందేమాతరం

**78.** భారత్‌లో అడుగు పెట్టిన తొలి యూరోపియన్లు?

1) ఫ్రెంచ్‌వారు 2) డచ్‌వారు 3) పోర్చుగీసువారు 4) ఇంగ్లిష్‌వారు

**79.** 'భారత అశాంతి పిత'గా పేరుగాంచింది?

1) సర్దార్ వల్లభాయ్ పటేల్ 2) లాలా లజపతిరాయ్

3) ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 4) బాలగంగాధర తిలక్

**80.** మహాత్మాగాంధీ 1948 జనవరి 30న ఏ నగరంలో హత్యకు గురయ్యారు?

1) న్యూఢిల్లీ 2) కలకత్తా 3) బొంబాయి 4) లక్నో

**81.** చివరి మొగల్ చక్రవర్తి?

1) ఆలంఘీర్ - II 2) షా ఆలం - II 3) బహదూర్ షా - II 4) అక్బర్ - II

**82.** టిప్పు సుల్తాన్ ఏ ఆంగ్లో - మైసూర్ యుద్ధంలో మరణించాడు?

1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

**83.** రామమోహన్ రాయ్‌కి 'రాజా' బిరుదునిచ్చి గౌరవించిన మొగల్ చక్రవర్తి?

1) మహ్మద్ షా 2) అహ్మద్ షా 3) షా ఆలం - II 4) అక్బర్ - II

**84.** ఆంధ్రలో హోంరూల్ లీగ్ కార్యదర్శి?

1) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 2) పర్వతనేని వీరయ్య చౌదరి

3) గాడిచర్ల హరిసర్వోత్తమరావు 4) ముట్నూరి కృష్ణారావు

**85.** బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ స్థాపకుడు?

1) దోండో కేశవ్ కార్వే 2) లాలా హరదయాళ్

3) మదన్ మోహన్ మాలవ్యా 4) దాదాభాయ్ నౌరోజీ

NOTE: Inform [redacted] h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

**86.** హైదరాబాద్ రాజ్య స్థాపకుడు?

1) నాసర్ జంగ్ 2) నిజాం-ఉల్-ముల్క్ 3) ముజఫర్ జంగ్ 4) సాలార్ జంగ్

**87.** భారతదేశంలో మొదటిసారి జనాభా లెక్కల సేకరణను ఎప్పుడు నిర్వహించారు?

1) 1870 2) 1871 3) 1872 4) 1873

**88.** భారతదేశంలో 'పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్'ను స్థాపించిన గవర్నర్ జనరల్?

1) లార్డ్ లిన్‌లిత్‌గో 2) లార్డ్ డల్హౌసీ 3) లార్డ్ కానింగ్ 4) లార్డ్ డఫ్రిన్

**89.** స్వామి దయానంద సరస్వతి 'ఆర్య సమాజ్'ను ఎప్పుడు స్థాపించారు?

1) 1845 2) 1855 3) 1865 4) 1875

**90.** మహాత్మాగాంధీ ఎవరి వల్ల ఎక్కువగా ప్రభావితులయ్యారు?

1) లియో టాల్‌స్టాయ్ 2) కారల్ మార్క్స్

3) జార్జి బెర్నార్డ్ షా 4) విలియం షేక్‌స్పియర్

**91.** 'ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1942 2) 1944 3) 1946 4) 1948

**92.** కిందివాటిలో 'మహారత్న' కంపెనీ కానిది?

1) ONGC 2) BHEL 3) SAIL 4) NMDC

**93.** 14వ ఆర్థిక సంఘం ఛైర్మన్?

1) వై. వేణుగోపాల్ రెడ్డి 2) సి. రంగరాజన్

3) విజయ్ కేల్కర్ 4) మాంటెక్‌సింగ్ అహ్లువాలియా

**94.** భారతీయ మహిళా బ్యాంకు (బీఎంబీ)ను ఏ రోజున ప్రారంభించారు?

1) 2013 ఆగస్టు 20 2) 2013 మార్చి 8

3) 2013 అక్టోబరు 31 4) 2013 నవంబరు 19

**95.** 2013 ప్రపంచ మానవాభివృద్ధి నివేదికలో భారత్ స్థానం?

1) 132 2) 134 3) 136 4) 138

**96.** పేదరికాన్ని గుర్తించేందుకు 'పి-ఇండెక్స్' పేరిట సూచీని రూపొందించిన ఆర్థికవేత్తను గుర్తించండి.

1) సి. రంగరాజన్ 2) మాంటెక్‌సింగ్ అహ్లువాలియా

3) అమర్త్యసేన్ 4) దువ్వూరి సుబ్బారావు

**97.** ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ)ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1945 అక్టోబరు 16 2) 1946 అక్టోబరు 16

3) 1947 అక్టోబరు 16 4) 1948 అక్టోబరు 16



NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com

[redacted]

**98.** దేశంలో వరి అత్యధికంగా పండించే రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్ 3) పశ్చిమబెంగాల్ 4) పంజాబ్

**99.** కిందివాటిలో జీడీపీలో ఉండనిది?

1) విదేశాల నుంచి వచ్చే ఆదాయం 2) వినియోగ వస్తు సేవల విలువ

3) మూలనిధి వస్తువుల విలువ 4) ప్రభుత్వం ఉత్పత్తి చేసిన వస్తుసేవల విలువ

**100.** 12వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం?

1) సమ్మిళిత, సుస్థిరాభివృద్ధితో కూడిన అభివృద్ధి

2) సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి, సమానత్వం

3) మానవాభివృద్ధి రంగాలకి సంబంధించి పేదరిక నిర్మూలన

4) పేదరిక నిర్మూలన, స్వావలంబన, ఉపాధి కల్పన

**101.** జాతీయ రైతుల కమిషన్ (ఎన్ఎఫ్సీ)ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 2000 2) 2002 3) 2004 4) 2006

**102.** నాబార్డ్ (NABARD)ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1980 2) 1982 3) 1984 4) 1986

**103.** వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (VAT)ను మొదటిసారిగా అమలు చేసిన రాష్ట్రం?

1) రాజస్థాన్ 2) గుజరాత్

3) ఉత్తరప్రదేశ్ 4) హర్యానా

**104.** స్వాతంత్ర్యానంతరం దేశంలో మొదటి బడ్జెట్ను ఏ రోజున ప్రవేశపెట్టారు?

1) 1947 నవంబరు 26 2) 1948 మార్చి 1

3) 1948 నవంబరు 26 4) 1949 మార్చి 1

**105.** భారతదేశంలో మొదటి స్టాక్ ఎక్స్ఛేంజీ అయిన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1975 2) 1980 3) 1985 4) 1990

**106.** విదేశీ మారకద్రవ్య నిరోధక చట్టం (FERA) ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1970 2) 1973 3) 1976 4) 1979

**107.** స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్నిసార్లు రూపాయి విలువను తగ్గించింది?

1) రెండు 2) మూడు 3) నాలుగు 4) అయిదు

**108.** 2013 నవంబరులో ఆర్బీఐ లఘు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎంత మొత్తంతో రీఫైనాన్స్ సౌలభ్యాన్ని కల్పించింది?

1) రూ.2 వేల కోట్లు 2) రూ.3 వేల కోట్లు

3) రూ.4 వేల కోట్లు 4) రూ.5 వేల కోట్లు

NOTE: Inform [redacted] h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**109.** 2013 మార్చి నాటికి వాణిజ్య బ్యాంకుల స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏలు) ఎంత శాతానికి చేరినట్లు ఆర్‌బీఐ ప్రకటించింది?

1) 3% 2) 3.1% 3) 3.2% 4) 3.3%

**110.** 2012 చివరినాటికి దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకుల్లోని వివిధ ఖాతాల్లో ఎవరూ క్లెయిమ్ చేయని మొత్తాలు (అన్‌క్లెయిమ్డ్ నిధులు) ఎంత ఉన్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది?

1) రూ.1,652.3 కోట్లు 2) రూ.2,652.3 కోట్లు

3) రూ.3,652.3 కోట్లు 4) రూ.4,652.3 కోట్లు

**111.** డిజాస్టర్ (విపత్తు) అనేది ఏ భాషా పదం?

1) లాటిన్ 2) గ్రీకు 3) అరబిక్ 4) ఫ్రెంచ్

**112.** కిందివాటిలో మానవ సంబంధిత వైపరీత్యం కానిది?

1) గ్లోబల్ వార్మింగ్ 2) పారిశ్రామిక ప్రమాదాలు

3) అంటువ్యాధులు ప్రబలడం 4) భూకంపాలు

**113.** జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రస్తుత ఉపాధ్యక్షుడు?

1) మాంటెక్‌సింగ్ అహ్లువాలియా 2) లాల్‌కృష్ణ అద్వానీ

3) మర్రి శశిధర్‌రెడ్డి 4) విజయ్ కేల్కర్

**114.** అంతర్జాతీయ విపత్తు నిర్వహణా దినోత్సవం?

1) ఆగస్టు 13 2) సెప్టెంబరు 13 3) అక్టోబరు 13 4) నవంబరు 13

**115.** భారత మొత్తం భూభాగంలో ఎంత శాతానికి వరదలు సంభవించే ముప్పుంది?

1) 10% 2) 12% 3) 14% 4) 16%

**116.** 'రింగ్ ఆఫ్ ఫైర్' ఏ సముద్రానికి సంబంధించింది?

1) పసిఫిక్ 2) అట్లాంటిక్ 3) హిందూ 4) బంగాళాఖాతం

**117.** అంతర్జాతీయ సునామీ సమాచార కేంద్రం ఎక్కడ ఉంది?

1) జకార్తా 2) హైదరాబాద్ 3) టోక్యో 4) హోనలులు

**118.** విపత్తు నిర్వహణలో అంతర్భాగాలు?

1) పునర్నివాసం 2) పునర్నిర్మాణం 3) నివారణ 4) పైవన్నీ

**119.** ఇండియాలో విపత్తు నిర్వహణ చట్టం రూపొందించిన సంవత్సరం?

1) 2003 2) 2005 3) 2007 4) 2009

**120.** భారతదేశ రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో విపత్తులకు గురవుతున్నవి?

1) 23 2) 24 3) 25 4) 26

NOTE: Inform [redacted] h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**121.** నిర్భయ చట్టానికి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదముద్ర వేసిన రోజు?

1) మార్చి 19, 2013    2) మార్చి 21, 2013
3) మార్చి 30, 2013    4) ఏప్రిల్ 2, 2013

**122.** భారతదేశంలో టెలిగ్రామ్ సేవలను ఏ రోజు నుంచి నిలిపివేశారు?

1) 2013 ఏప్రిల్ 14    2) 2013 మే 14
3) 2013 జూన్ 14    4) 2013 జులై 14

**123.** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏ నెలను 'తుపాన్ల నెల' గా పిలుస్తారు?

1) సెప్టెంబరు    2) అక్టోబరు    3) నవంబరు    4) డిసెంబరు

**124.** ఖండాంతర క్షిపణి అగ్ని-5ను ఇటీవల భారత్ విజయవంతంగా పరీక్షించిన రోజు?

1) 2013 సెప్టెంబరు 15    2) 2013 అక్టోబరు 15
3) 2013 నవంబరు 15    4) 2013 డిసెంబరు 15

**125.** ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ కేంద్రాన్ని 2013లో ఏ దేశంలో ప్రారంభించారు?

1) యూఏఈ    2) అమెరికా    3) చైనా    4) జపాన్

**126.** FRAGRANCE ని SBHSBODFG గా కోడ్ చేస్తే IMOPOSING ని ఏమని కోడ్ చేస్తారు?

1) NQPIJHOJ    2) NQPIJOHI    3) NQTPJOHJ    4) NQPTJOHJ

**127.** REASON ను '5' గా కోడ్ చేశారు. BILIEVED ని '7' గా కోడ్ చేశారు. అయితే, GOVERNMENT ని ఏవిధంగా కోడ్ చేయాలి?

1) 6    2) 8    3) 9    4) 7

**128.** 3, 8, 13, 24, 41, ?

1) 70    2) 75    3) 80    4) 85

**129.** రాధ ఆగ్నేయ దిశగా 7 మీ. నడిచి ఆ తర్వాత పశ్చిమ దిశగా 14 మీ. నడిచింది. అక్కడి నుంచి వాయువ్య దిశలో 7 మీ. వెళ్లి, అక్కడి నుంచి తూర్పు దిశగా 4 మీ. నడిచి ఆగిపోయింది. అయితే బయలుదేరిన స్థానం నుంచి రాధ ఎంత దూరంలో ఉంది?

1) 3 మీటర్లు    2) 4 మీటర్లు    3) 10 మీటర్లు    4) 11 మీటర్లు

**130.** 2, 5, 9, 19, 37, ?

1) 76    2) 75    3) 74    4) 72

**131.** FLP, INS, LPV, ?

1) ORY    2) UXZ    3) VXY    4) SVW

NOTE: Inform[redacted]h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com

[redacted]

**132.** ROSE ను 6821, CHAIR ను 73456 గా, PREACHను 961473గా కోడ్ చేస్తే SEARCHను ఏ విధంగా కోడ్ చేస్తారు?

1) 246173 2) 214673 3) 214763 4) 216473

**133.** మట్టిని గాలి అని, గాలిని నీరు అని, నీటిని బావి అని, బావిని ద్వీపం అని, ద్వీపాన్ని ఆకాశం అని అంటే నీటిని ఎక్కడి నుంచి తోడుకుంటారు?

1) బావి 2) ద్వీపం 3) ఆకాశం 4) ఏదీకాదు

**134.** ఒక సంకేత భాషలో Tom kun sud అంటే Dogs are barking, kun jo mop అంటే Dogs and horses, mut jom ko అంటే Donkeys are mad అయితే, barking కు కోడ్ ఏమవుతుంది?

1) sud 2) kum 3) jo 4) tom

**135.** ఒక వృద్ధుడిని చూపించి కైలాస్ ఈ విధంగా చెప్పాడు - "ఆయన కుమారుడు నా కుమారుడికి మామ". అయితే ఆ వృద్ధుడు కైలాస్‌కు ఏమవుతాడు?

1) సోదరుడు 2) మామ 3) తండ్రి 4) తాత

**136.** 97, 98, 100, 103, ?, 112, 118

1) 97 2) 117 3) 107 4) 109

**137.** ఆరు డజన్ల మామిడి పండ్ల విలువ రూ.1700. అయితే 215 మామిడి పండ్ల విలువ ఎంత?

1) రూ. 6400 2) రూ.4800 3) రూ. 5000 4) రూ. 3600

**138.** రాజేష్ జనవరి 12న జన్మించాడు. ఆ సంవత్సరం మనదేశ రిపబ్లిక్ దినోత్సవం బుధవారం జరిగింది. మోహన్ రాజేష్ కంటే 11 రోజులు చిన్నవాడు. అయితే మోహన్ ఏ రోజున జన్మించాడు?

1) శనివారం 2) గురువారం 3) మంగళవారం 4) ఆదివారం

**139.** ఒక పుస్తకాన్ని రూ.194లకు అమ్మితే 3% నష్టం వచ్చింది. అయితే పుస్తకం వెల ఎంత?

1) రూ.212 2) రూ.202 3) రూ.200 4) రూ.186

**140.** స్పీడోమీటర్ : స్పీడు :: బారోమీటర్ : ?

1) పీడనం 2) ఉష్ణోగ్రత 3) శక్తి 4) బలం

**141.** ఓర్పు : సహనం :: ధైర్యం : ?

1) హింస 2) బాధ 3) సాహసం 4) కృషి

**142.** కింది పదాల్లో భిన్నమైంది కనుక్కోండి.

1) క్రీస్తు 2) కృష్ణుడు 3) అల్లా 4) మహ్మద్

**143.** గడియారంలో సమయం 4:30 అయ్యింది. నిమిషాల ముల్లు తూర్పును సూచిస్తుంటే, గంటల ముల్లు ఏ దిశను సూచిస్తుంది?

1) తూర్పు 2) ఉత్తరం 3) వాయవ్యం 4) ఈశాన్యం

NOTE: Inform [redacted] h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



**144.** రోజులో ఎన్నిసార్లు గడియారంలోని ముల్లులు లంబకోణంలో ఉంటాయి?

1) 22　　2) 24　　3) 44　　4) 48

**145.** కింది మాటలు నిఘంటువులో ఏ వరుసలో కనిపిస్తాయి?

(A) plane　　(B) plain　　(C) plenty

(D) player　　(E) place

1) A, B, E, D, C　　2) E, A, B, D, C

3) E, B, A, D, C　　4) A, E, B, C, D

**146.** ఒక వ్యక్తి రూ.1200లకు ఒక టేబుల్, రూ.300లకు ఒక కుర్చీ చొప్పున రూ.8100 లకు కొనుగోలు చేశాడు. అతడు రూ.8100 లకు వీలైనన్ని టేబుల్స్ కొంటే, కొనుగోలు చేసిన టేబుల్స్, కుర్చీల మధ్య నిష్పత్తి ఎంత?

1) 5:7　　2) 1:4　　3) 1:2　　4) 2:1

**147.** 10 రోజుల్లో 10 మంది పనివాళ్లు 10 గుంటలు తవ్వగలరు. 20 గుంటలను 40 మంది పనివాళ్లు ఎన్ని రోజుల్లో తవ్వగలరు?

1) 40　　2) 20　　3) 10　　4) 5

**148.** ఒక వరుసలో ఎడమ నుంచి కమల్ ఆరో స్థానంలో ఉన్నాడు. అప్పు కుడినుంచి నాలుగో స్థానంలో ఉన్నాడు. కమల్, అప్పు పరస్పరం తమ స్థానాలను మార్చుకుంటే అప్పు స్థానం కుడినుంచి 17. అయితే ఎడమ నుంచి కమల్ ఏ స్థానంలో ఉంటాడు?

1) 12　　2) 19　　3) 21　　4) 7

**149.** ఒక పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో 125 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. పాసైనవారి శాతం ఎంత?

1) 20%　　2) 75%　　3) 30%　　4) 10%

**150.** ఒక వర్తకుడు ఒక వస్తువును రూ.450లకు అమ్మితే అతడికి 20% నష్టం వచ్చింది. 20% లాభం రావాలంటే ఆ వస్తువును ఎంతకు అమ్మాలి?

1) రూ.675　　2) రూ.600　　3) రూ.575　　4) రూ.725

NOTE: Inform [redacted] h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.

www.wingovtjobs.com



# జవాబులు

1-1; 2-1; 3-2; 4-4; 5-4; 6-4; 7-3; 8-4; 9-2; 10-1; 11-3; 12-4; 13-1; 14-4; 15-1; 16-4; 17-3; 18-3; 19-2; 20-2; 21-4; 22-1; 23-2; 24-3; 25-4; 26-1; 27-2; 28-1; 29-4; 30-4; 31-3; 32-1; 33-1; 34-3; 35-3; 36-3; 37-1; 38-2; 39-3; 40-4; 41-1; 42-2; 43-3; 44-2; 45-1; 46-1; 47-2; 48-3; 49-4; 50-4; 51-3; 52-2; 53-1; 54-1; 55-1; 56-4; 57-3; 58-1; 59-1; 60-2.; 61-1; 62-2; 63-3; 64-1; 65-2; 66-1; 67-2; 68-3; 69-3; 70-4; 71-2; 72-2; 73-3; 74-3; 75-3; 76-1; 77-1; 78-3; 79-4; 80-1; 81-3; 82-4; 83-4; 84-3; 85-3; 86-2; 87-3; 88-2; 89-4; 90-1; 91-4; 92-4; 93-1; 94-4; 95-3; 96-3; 97-1; 98-3; 99-1; 100-1; 101-3; 102-2; 103-4; 104-1; 105-1; 106-2; 107-3; 108-4; 109-2; 110-3; 111-4; 112-4; 113-3; 114-3; 115-2; 116-1; 117-4; 118-4; 119-2; 120-3; 121-4; 122-4; 123-2; 124-1; 125-1; 126-4; 127-3; 128-1; 129-3; 130-2; 131-1; 132-2; 133-2; 134-1; 135-2; 136-3; 137-3; 138-4; 139-3; 140-1; 141-3; 142-4; 143-4; 144-3; 145-3; 146-4; 147-4; 148-2; 149-2; 150-1.

**ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని హైదరాబాద్‌లోని RICE నిపుణుల బృందం రూపొందించింది.**

NOTE: Inform... www.eenadupratibha.net ...h the original.

NOTE: Information provided here is only for reference. It may vary the original.